అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
బుధవారం 06, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :231 | పేజీలు :05

## మూడేళ్లలో మామునూర్ ఎయిర్‌పోర్ట్..

- త్వరగా భూసేకరణ పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి
- ప్రతీ పదిహేను రోజులకోసారి పనుల పురోగతిపై రివ్యూ ..
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


02

## రేపు పొంగులేటి రాక..

- వరంగల్, మానుకోట జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రి పర్యటన
- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



03



# పేమెంట్ కలెక్షన్!

## భూపాలపల్లి మున్సిపాలిటీలో వసూళ్ల పర్వం

- మున్సిపల్ కార్మికులకు ప్రతినెల వేతనంపై ప్రభుత్వం రూ.వెయ్యి పెంపు
- భూపాలపల్లి మున్సిపాలిటీలో సర్కారు ఉత్తర్వులు బేఖాతర్
- ఇక్కడ మున్సిపల్ కార్మికులకు కొద్ది నెలలు అందని పెరిగిన రూ.వెయ్యి
- ఏరియర్స్ చెల్లింపు కోసం ఒక్కొక్కరి నుంచి కొందరు రూ.వెయ్యి వసూలు
- అయినా ఇప్పటికీ కార్మికులకు ఏరియర్స్ చెల్లించని వైనం

05

జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణం శరవేగంగా విస్తరిస్తుంది. అభివృద్ధిలో పరుగు పెడుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. సమగ్ర ప్రగతి కోసం వివిధ పద్దుల నుంచి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తుంది. ఈ క్రమంలో పక్కా ప్రణాళికతో డెవలప్మెంట్ పై దృష్టి సారించాల్సిన స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలోని కొందరు అధికారులు, ఉద్యోగులు తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ప్రతి పనికో రేటు ఫిక్స్ చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమతుల నుంచి మొదలుకొని ఇంటి నెంబర్ల కేటాయింపు, నల్లా కనెక్షన్లు, కాంట్రాక్టర్లకు చెల్లింపులు, పన్నుల వసూళ్ల వరకు అందిన గాడికి దండుకుంటున్నారు. చివరకు ఈ మున్సిపాలిటీకి చెందిన అవుట్ సోర్సింగ్ కార్మికులను కూడా వదిలిపెట్టడం లేదు. ఇక్కడ అవుట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న సానిటేషన్ సహా ఇతర కార్మికులకు వేతనాల చెల్లింపులోనూ ముడుపులు ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఈ కార్మికులకు రావాల్సి ఉన్న ఏరియర్స్ అమౌంట్ చెల్లింపు కోసం ఇటీవల డబ్బు కలెక్షన్ చేసినట్లు సమాచారం. ఒక్కొక్కరి నుంచి రూ.వెయ్యి చొప్పున వసూలు చేసినట్లు తెలిసింది. డబ్బు సమర్పించుకున్నప్పటికీ కార్మికులకు మున్సిపాలిటీ నుంచి రావాల్సిన ఏరియర్స్ అమౌంట్ అందకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. -అక్షరదర్బార్, నిఘావిభాగం

## సెటిల్ మెంట్ల ఎస్సై!

- సివిల్ తగాదాల్లోనే తలమునకలు !
- భూ పంచాయితీలకు అడ్డాగా మారిన ఠాణా !
- బాధితులకే అవమానాలు, బెదిరింపులు
- మితిమీరుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్ ఆగడాలు
- వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న వైనం
- వరంగల్ పోలీస్ కమిషనర్‌కు వరుస ఫిర్యాదులు
- గతంలోనూ ఎస్సైపై వెల్లువెత్తిన ఆరోపణలు
- తాజాగా మరో వివాదంలో ఇరుకున్న ఆఫీసర్
- సీపీని కలిసేందుకు సిద్ధమవుతున్న బాధితులు

04

వివరాలు రేపటి సంచికలో ...



## ఓరుగల్లుపై వరాల జల్లు ఖాయం..

- ముఖ్యమంత్రి పర్యటనలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం
- పూర్తిస్థాయి మంచినీటి కేంద్రంగా భద్రకాళీ చెరువు
- మాడ వీధుల అభివృద్ధి, నాలాల విస్తీర్ణం, కాజీపేట ఆర్‌వోబీ పనులపై ప్రత్యేక శ్రద్ధ
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

04

బుధవారం
06.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



సర్వేను ప్రారంభిస్తున్న మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ

# కుల గణన షురూ..

- 75 ప్రశ్నలతో స్పెషల్ ఫార్మాట్‌తో వివరాల సేకరణ
- 87,900 మంది ఎన్యూమరేటర్లతో సర్వే
- పటాన్ చెరులో సర్వేను ప్రారంభించిన మంత్రులు రాజనర్సింహ, కొండా సురేఖ
- జీహెచ్ఎంసీలో పొన్నం ప్రభాకర్..

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర, ఇంటింటి, కుటుంబ సర్వే మొదలైంది. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో లాంఛనంగా ప్రక్రియను ప్రారంభించారు. ఇంటింటికీ స్టిక్కర్లను అంటించిన అధికారులు వారికి కేటాయించిన ఇండ్లకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించడం ప్రారంభించారు. వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయనున్నారు. ఏ ఇంటికి ఎప్పుడు వస్తారనే విషయం ముందుగానే తెలియజేస్తారు. దీంతో ఆయా కుటుంబాలకు సంబంధించిన పెద్దలు లేదా ఎవరు అందుబాటులో ఉండే వాళ్ళు ఇంటి సభ్యులకు సంబంధించిన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి. ఇంట్లో ఎంతమంది ఉంటారు, ఏం చేస్తారు, అనే దగ్గర నుంచి కులం, ఉపకులం, భూమి, సంపాదన, గొర్రెలు, బర్రెలు, అప్పులు, ఆదాయం, రాజకీయ పోస్టుల్లో ఉన్నారా ..? ఏమైనా పదవుల్లో పని చేస్తున్నారా..? అనే ప్రశ్నలకు సమాధానాలు సేకరించనున్నారు. పార్ట్ –1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలు, పార్ట్ –బీలో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలు ఉన్నాయి.

### ఈనెల 30 డెడ్ లైన్

రాష్ట్రవ్యాప్తంగా 87, 900 మంది ఎన్యుమరేటర్లు, 8, 500 మంది పరిశీలకులు సర్వేలో పాల్గొంటున్నారు. సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఒక్కో సూపర్‌వైజర్‌ను నియమించారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండనున్నారు. కుల గణన సర్వే సమాచార సేకరణ డేటా ఎంట్రీ ఈనెల 30 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏ రోజు వివరాలను ఆ రోజే పూర్తి చేసి వివరాలను కంప్యూటర్‌లో పొందుపర్చనున్నారు. జిల్లాల కలెక్టర్లు ఈ బాధ్యతలను పర్యవేక్షించనున్నారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రాష్ట్రప్రభుత్వం కులగణన చేపడుతోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా తాజాగా డెడికేటెడ్ కమిషన్ కూడా ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.



మాట్లాడుతున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

# మూడేళ్లలో మామునూర్ ఎయిర్ పోర్ట్..

- త్వరగా భూసేకరణ పూర్తిచేయాలి
- తాత్కాలిక ఏర్పాట్ల కంటే భవిష్యత్ అవసరాలే ముఖ్యం..
- పెద్ద నగరాలతో విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలి
- ప్రతీ పదిహేను రోజులకోసారి పనుల పురోగతిపై రివ్యూ ..
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష

అక్షరదర్బార్, హైదరాబాద్: మూడేండ్లలో మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి కావాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో తన చాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్ పై ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష నిర్వహించారు. తాత్కాలిక ఏర్పాట్ల కంటే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. త్వరితగతిన భూసేకరణ పూర్తిచేసి మూడేండ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని ఆదేశించారు. ప్రతీ పదిహేను రోజులకోసారి పనుల పురోగతిపై రివ్యూ చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలాగా హామీలతో కాలం వెల్లబుచ్చితే అర్థం లేదని, విమానాశ్రయం నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ ను ఉడాన్ స్కీంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలని ఉన్నతాధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచించారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యి స్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్ ను తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్ వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులపై పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈసమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎవియేషన్ డైరెక్టర్ భారత్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన పాల్గొన్నారు.



చిన్నారిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, తదితరులు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్,దుగ్గొండి : రేఖంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అసాల మాధవి – అశోక్ కుమార్తె నిఖిత నూతన ఫల పుష్పాలంకరణ వేడుకకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు షెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు కిరణ్ రెడ్డి, నర్సింగరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దంజా నాయక్, రామారావు మట్ట రాజు ఇంగోలి రాజేశ్వరరావు, ,వేముల ఇంద్ర దేవ్, మనోహర్, శివాజీ బండారి ప్రకాష్ అమ్మ రోహిత్, సుకినే నాగరాజు సుకెనె శ్రీనివాస్ అసాల ఐలయ్య, కొత్తకొండ మొగిలి, రాజేందర్, మనోహర్, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పసులాది రాములమ్మకు నివాళి

అక్షరదర్బార్, ఏనుమాముల: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్ బంధువు పసులాది రాములమ్మ ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, జిల్లా నాయకులు చిలువేరు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ బుధవారం నివాళులర్పించారు. రాములమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కడెం కుమార్, పస్తం శంకర్, పురాణం రవి, ఎన్టీఆర్ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ముసలమ్మకుంట ఇందిరమ్మ ఫేస్ వన్ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, ఏకామ్రచారి, కన్న తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సీఎంకు చెక్కును అందజేస్తున్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు

# ముఖ్యమంత్రి సహాయనిధికి భారీ విరాళం

- రూ. కోటీ యాభై లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం టెస్కాబ్, డీసీసీబీ సోసైటీ ఉద్యోగులు భారీ విరాళం అందజేశారు. వేతనం నుంచి రూ. కోటి యాభై లక్షల విలువ గల చెక్కును తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. టెస్కాబ్ డైరెక్టర్లు, యూనియన్ నాయకులతో కలిసి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా వరద బాధితుల సహాయార్థం విరాళం అందజేసిన టెస్కాబ్, డీసీసీబీ యాజమాన్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, డైరెక్టర్లు చిట్టి దేవేందర్ రెడ్డి, బొజారెడ్డి, వేంకటేశ్వర రావు, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టెస్కాబ్, డీసీసీబీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





# ధడేల్.. ధడేల్..!

- రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా
- నిబంధనలు ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా దందా
- అధికారుల అండతో బరితెగింపు..
- ఇష్టారాజ్యంగా మందుగుండుతో పేళుల్లు..
- మాయమవుతున్న గుట్టలు..
- యథేచ్ఛగా ప్రకృతి సంపద దోపిడీ..
- గతంలో మైనింగ్ సర్వే పేరుతో ఐదు లక్షలు నొక్కేసిన అధికారులు !
- ఎమ్మెల్యే జీఎస్సార్ ఆదేశాలు భేఖాతర్..
- ఆఫీసర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలని డిమాండ్

## ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్

భూపాపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలను అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని క్రషర్లపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలో మైనింగ్ అంతా దుర్వినియోగం అవుతోందని, మైనింగ్ పై సర్వే చేయాలని అధికారులను ఆదేశించగా వారు క్రషర్ యజమానులతో ఐదు లక్షలతో డీల్ మాట్లాడుకుని కుమ్మక్కయ్యారని స్వయంగా ఎమ్మెల్యే ఆరోపించారు. క్రషర్ నుండి ఆదనపు మోతాదులో ట్రాక్టర్ టిప్పర్ వెళితే వాటిపై జరిమానా విధించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కానీ అధికారులు అవేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండటం మండలంలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

అక్షర దర్బార్, శాయంపేట : మైనింగ్ మాఫియా రెచ్చిపోతోంది. నిబంధనలు ఉల్లంఘించి ప్రకృతి సంపదను యథేచ్ఛగా దోచుకెళ్తోంది. దీంతో క్రమక్రమంగా గుట్టలు మాయమైపోతున్నాయి. శాయంపేట మండలంలో కొందరు బడా వ్యక్తులు మైనింగ్ మాఫియాను నడిపిస్తున్నారు. తూతూమంత్రంగా అనుమతులు పొంది అక్రమంగా గుట్టలను మింగుతున్నారు. మరికొందరు లీజు గడువు ముగిసినప్పటికీ అధికారులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా శాయంపేట మండలంలో 'ప్రగతి' కోసం పేరు మారిన వాగు అవతల గల గ్రామంలోని ఓ క్రషర్ నిర్వాహకులు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుట్టపై నుండి 120 ఫీట్ల లోపల మందుగుండు సామాగ్రి అమర్చి బోర్ బ్లాస్టింగ్ చేయడం వల్ల గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారని చెబుతున్నారు. బోర్ బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద శబ్దంతో దుమ్ముధూళి అంతా ఇళ్లల్లోకి చేరుతోందని వాపోతున్నారు. బ్లాస్టింగ్ వాళ్ళ ఇళ్ల గోడలకు పగల్లు ఏర్పడుతు న్నాయని, ఇంటిపై రేకులు పగిలిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. క్రషర్ యజమాని దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.

గుట్ట నుంచి కంకర గ్రానైట్ తవ్వకాల కోసం రెవెన్యూ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ ఓ సి), భూగర్భ గనుల (మైనింగ్) శాఖ నుంచి లీజు పత్రంతోపాటు పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్) నుంచి కన్సల్ట్ ఫర్ ఎస్టాబ్లిష్మెంట్ (సీఎఫ్ ఓ) అనుమతులు తీసుకోవాల్సి ఉంది. కానీ సదరు క్రషర్ నిర్వాహకులకు ఎలాంటి అనుమతులు లేవని సమాచారం. అంతేగాక మైనింగ్ చేయడానికి ఐదు హెక్టార్లకు మించితే స్థానికుల అభిప్రాయాలను సేకరించాల్సి ఉంది. ఇవేమీ లేకుండా పీసీబీ, రెవెన్యూ, మైనింగ్ అధికారుల సమన్వయంతో క్రషర్‌కు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

### - రాత్రి, పగలు తేడా లేకుండా బ్లాస్టింగ్

బ్లాస్టింగ్ చేయాలంటే మైనింగ్, పోలీసుల అనుమతితో పాటు స్థానిక ప్రజల ఇల్లు తదితర వాటిని పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ సదరు క్రషర్కు ఎలాంటి అనుమతులు లేకుండానే కంప్రెషర్ తో బ్లాస్టింగ్ చేస్తున్నారని పేలుడు ధాటికి ఇల్లు కం పించడం తోపాటు నెర్రలు బారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రాత్రిపగలు తేడా లేకుండా గుట్టలో బ్లాస్టింగ్ జరుగుతుండడంతో పొలాలకు వెళ్లే రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక సదరు క్రషర్ నుండి నిబంధనలకు విరుద్ధంగా కంకర, డస్ట్ అంతా టన్ను ల కొద్ది తరలిపోతున్నది. నిత్యం వందలాది టిప్పర్ల రాకపోకలతో వచ్చే దుమ్ము తో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

# మల్లారం బ్రిడ్జిని మింగేస్తున్నారు!



వాహనాల ఓవర్ లోడుతో దెబ్బతిన్న బ్రిడ్జి

- డేంజర్ జోన్లో మల్లారం వంతెన
- బొగ్గు లారీల ఓవర్ లోడ్ కు ఛిద్రమైన మల్లారం బ్రిడ్జి
- పూర్తిగా చెదిరిపోయిన బ్రిడ్జ్ పై లేయర్
- ఏఎమ్మార్,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల దాష్టీకం
- మల్హర్ మండలంలో రోడ్లన్నీ గుంతలమయం
- నెల నెలా పారితోషికంలో అధికారులు

అక్షర దర్బార్, కాటారంః
అటవీ ప్రాంత ప్రజా అవసరాలకై నిర్మించిన బ్రిడ్జిని నామరూపాల్లేకుండా పారిశ్రామికులనే రాబంధులు మింగేస్తున్నారు.ఆ ప్రాంత ప్రజల అవసరాలతో మాకేం సంబంధమని.. మా స్వలాభం మాదేనంటూ ప్రజాభివృద్ధి కట్టడాలను చిందరవందర చేస్తూ రాజ్యమేలుతున్నారు. అక్కడి ప్రకృతిని కొల్లగొట్టడమే కాకుండా అభివృద్ధి నిర్మాణాలను సైతం ధ్వంసం చేస్తుండగా ప్రేక్షక పాత్ర వహించడం ఆ ప్రాంత ప్రజల వంతు అవుతున్నది.అడ్డొచ్చే ఏ వ్యవస్థనైనా బాజాప్తా కాంప్రమైజ్ చేసుకుంటుండగా ఎవరైనా ప్రశ్నిస్తే మీతో ఏమవుతుందంటూ జులూం చేస్తున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచర్ల అడవుల్లో ఏఎమ్మార్, లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ కాంట్రాక్టర్స్ వ్యక్తులు సంయుక్త సపరివారంగా దందా చేస్తూ ముందుకుసాగుతుండగా ఆ తతంగంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### మల్లారం బ్రిడ్జినే మింగేస్తున్న ఏఎమ్మార్

తాడిచర్ల ఓపెన్ కాస్ట్లో బొగ్గుని తవ్వి తీసి తరలించడానికి ఏఎమ్మార్ అనే కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వగా ఆ కంపెనీ వారి సయోక్తులైన వ్యక్తులకు లారీ ట్రాన్స్పోర్టు కాంట్రాక్టు బాధ్యతలని అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి సజావుగా సాగాల్సిన బొగ్గు తరలింపు వ్యవహారాన్ని ఓవర్ లోడ్ గా మార్చుకుని మూడు పువ్వులు, ఆరు కాయలుగా తమ దందాను కొనసాగిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులకు నెల నెలా తగినంత పారితోషకాన్ని అందిస్తూ వారిని బొమ్మల్లా ఆడిస్తుండడం గమనార్హం. కాగా ఒకప్పుడూ అటవీప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం లేక చుట్టూ వాగులు వరదలతో అల్లాడిపోతున్న ప్రజల సౌకర్యార్థం 1997–98 సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే చల్ల రాంరెడ్డి హయాంలో రూ.1కోటి30 లక్షల నిధులతో మల్లారం బ్రిడ్జి ని నిర్మించారు. అప్పటి నుండి ఆ బ్రిడ్జిపై రాకపోకలు సజావుగా సాగిస్తున్న ప్రజలకు ఏఎమ్మార్, లారీ ట్రాన్స్పోర్టు అసోసియేషన్ కాంట్రాక్టర్లు ఎంట్రీ తర్వాత అటుగా పోవాలంటేనే భయపడుతున్నారు. నిత్యం ఓపెన్ కాస్టు నుండి సుమారు 160 లారీలు రెండు,మూడు ట్రిప్పుల చొప్పున బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తుండగా బ్రిడ్జి పై లేయర్ పూర్తిగా పోవడంతో పాటు పగుళ్లు తేలుతూ సెంట్రింగ్ బయటపడడంతో అటుగా ప్రయాణించాలంటే జనాలు జంకుతున్నారు.

### వారి వ్యాపారం సరే..రోడ్లైనా నిర్మించేనా..?

తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి నిత్యం వందలాది వెహికిల్స్ వెళుతుండగా తాడిచర్ల గ్రామం నుండి భూపాలపల్లి వరకు రోడ్లు చిన్నాభిన్నమవుతున్నాయి.ముఖ్యంగా మల్హర్ మండలానికి వెళ్లాలంటేనే వామ్మో ఆ రోడ్డా నేను రాను బాబోయ్ అంటూ ఆ ప్రాంత ప్రజల బంధువులు,అక్కడ డ్యూటి వేయించుకోవాలంటేనే అధికారులు హడలిపోతున్నారు.నాగులమ్మ నుండి మొదలుకుని తాడిచర్ల వరకు ప్రతీ 100 అడుగులకు గుంతలు ఉండగా బైక్ లపై తప్పా కార్లను నడిపించే పరిస్థితి ఆ మండలంలో లేదనే చెప్పుకోవచ్చు.పోనీ ఇంత జరిగినా ఆ పనులన్నీ అయిపోయాక రోడ్లైనా బాగు చేయిస్తారని అనుకుంటే మాకేం సంబంధమంటూ మేమందరికీ మామూళ్లు ఇస్తున్నాం కదా రోడ్లు వేయిస్తామంటూ చెప్పామా అంటూ నిర్లక్ష్యపు సమాధానాలిస్తున్నట్లు సమాచారం.అయితే ప్రతివాదనాల నడుమ జెన్కో సంస్థ రూ.1కోటి మంజూరు చేయగా వారికి నచ్చిన కాంట్రాక్టరుకు అది అప్పచెప్పడంతో అక్కడక్కడ ప్యాచ్ వర్కులు చేయించి చేతులు దులుపుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.మా ప్రకృతినే తీసుకుపోతారు..మా రోడ్లనే కరాబ్ చేసి మమ్మల్ని ఇబ్బందులను గురి చేస్తారా అంటూ మల్హర్ మండల ప్రజలు వాపోతున్నారు.


పగుళ్ల తో సెంట్రింగ్ తేలిన బ్రిడ్జి స్లాబ్

బుధవారం
06.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# కల్తీ విత్తనాలతో రైతుల పరేషాన్..!

- రైతులను నట్టేట ముంచిన కళ్యాణి ఫర్టిలైజర్...
- షాప్ ముందు ధర్నాకు దిగిన రైతులు
- పట్టించుకోని యజమాన్యం, అధికారులు
- ఆత్మహత్యే శరణ్యమంటున్న రైతులు



పర్టిలైజర్ షాపు ముందు ధర్నా చేస్తున్న రైతులు

అక్షర దర్బార్, పరకాల: ఆరుగాలం కష్టపడి పంటలు పండించేందుకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంట పండించేందుకు కష్టపడుతున్న రైతులకు కల్తి విత్తనాలతో తీవ్ర నష్టపోయిన సంఘటన శాయంపేట మండలం పత్తిపాకలో జరిగింది. సంఘటన పూర్వపరాలకు వెళితే పరకాల పట్టణానికి చెందిన కళ్యాణి ఫర్టిలైజర్ అండ్ సీడ్ కంపెనీవారు శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రైతులకు 70 ఎకరాలకు ఎకరానికి 45 క్వింటాళ్ల రాబడి వస్తుందని శ్రీ ఆమని వరి విత్తనాలను అమ్మడం జరిగింది. రైతులు వరి నాట్లు వేసి కలుపులు తీసి వేలకు వేలు పెట్టుబడి పెడితే వరి పొట్టకు వచ్చిన సమయంలో ఒకే పాదుపు మూడు రకాలుగా ఈనడంతో పూర్తిగా కల్తీ విత్తనాలు విక్రయించినట్లు రైతులు గమనించారు. వెంటనే వరి విత్తనాలు కల్తీ జరిగినట్లు షాప్ యజమానికి సమాచారం ఇచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు. షాపు యజమాని కంపెనీ డీలర్లకు సమాచారం తెలుపుతానని రైతులను ఇంటికి పంపడంతో రైతులు వారి గ్రామానికి వెళ్లడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు రైతులకు సరైన న్యాయం చేయలేదని బుధవారం షాప్ ముందు రైతులు ధర్నాకు దిగారు. ఎకరానికి 20 నుండి 30 వేల పెట్టుబడి పెట్టినట్లు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇంత జరుగుతున్న కంపెనీ యజమాన్యం ఫర్టిలైజర్ యజమాని, వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . దీనిపై పరకాల ఏవో శ్రీనివాస్ ను సంప్రదించగా కల్తీ విత్తనాలపై రైతులు ఎవరు ఫిర్యాదు చేయలేదని, ఒకవేళ రైతులకు కల్తీ విత్తనాలు విక్రయించినట్లయితే ఆ కంపెనీపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# ప్రెస్ క్లబ్ లో గలాటా..

- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టుల ఫిర్యాదు



సుబేదారి ఇన్ స్పెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యులు

అక్షరదర్బార్, హన్మకొండ: ప్రెస్ క్లబ్‌లో గలాటా సృష్టించి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై ప్రెస్ క్లబ్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిన్న, ఈరోజు ప్రెస్ క్లబ్ లో కొందరు జర్నలిస్టులమంటూ ప్రవేశించి ప్రెస్ క్లబ్ బాయ్‌ని దుర్భాషలాడటమే కాకుండా అక్కడే ఉన్న కోశాధికారి అమర్ ఇదేంటని అడిగినందుకు ఆయనపై సైతం దురుసుగా ప్రవర్తించి అక్కడ నుండి వెళ్లిపోయారు. నిన్న సాయంత్రం వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జర్నలిస్టులను గౌరవించాలని, పద్దతి మార్చుకోవాలని డీజేఎఫ్ పేరిట తప్పుడు ప్రకటన చేశారు. ఈరోజు ఉదయం కొంతమందితో వచ్చి క్లబ్‌లో హంగామా చేస్తూ అక్కడే ఉన్న క్లబ్ బాధ్యులు, పలువురు జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడారు. ఈ సంఘటనలపై పోలీస్ కమిషనర్ కు వివరించి, సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సుబేదారి ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డిని కోరారు. నకిలీ విలేకరుల విషయంలో ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.

# సెటిల్ మెంట్ల ఎస్సై !

- సివిల్ తగాదాల్లోనే తలమునకలు !
- భూ పంచాయితీలకు అడ్డాగా ఠాణా !
- బాధితులకే అవమానాలు, బెదిరింపులు
- మితిమీరుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్ ఆగడాలు
- వరుస వివాదాల్లో చిక్కుకుంటున్న వైనం
- వరంగల్ సీపీకి వరుస ఫిర్యాదులు
- గతంలోనూ ఎస్సైపై పలు ఆరోపణలు
- తాజాగా మరో వివాదంలో ఆఫీసర్
- పోలీస్ కమిషనర్ ను కలిసేందుకు సిద్ధమవుతున్న బాధితులు
- వివరాలు రేపటి సంచికలో...

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:
వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొందరు పోలీసుల తీరు వివాదాస్పదం అవుతోంది. కాసుల కోసం కొందరు ఖాకీలు అడ్డదారులు తొక్కుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సివిల్ తగాదాల్లో తలదూర్చడమేగాక పలువురు ఎస్సైలు, సీఐలు ఠాణాల్లోనే పంచాయితీలు నిర్వహిస్తున్నారు. అంతేగాక తమ మాట వినకుంటే బాధితులపైనే చర్యలకు దిగుతున్నారు. స్టేషన్లకు పిలిపించుకొని భౌతికదాడులకు పాల్పడటమేగాక మానసికంగానూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఓ ఠాణాలో వెలుగుచూసింది. హన్మకొండ జిల్లా పరకాల సబ్ డివిజన్ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఒక ఎస్సై... తాను పనిచేస్తున్న ఠాణాను సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూతగాదాల్లోనే మునిగితేలుతున్న ఆయన బాధితులపైనే ఉల్టా కేసులు నమోదు చేస్తూ వేధిస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలోనే ఎస్సై ఆగడాలు భరించలేక ఓ మహిళ కొద్దిరోజుల క్రితం న్యాయంకోసం వరంగల్ పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించారు. తాజాగా మరో బాధిత కుటుంబం రక్షణ కల్పించాలని, ఎస్సైపై చర్యలు తీసుకోవాలని సీపీని కలిసేందుకు సిద్ధమవుతుండటం గమనార్హం. మితిమీరుతున్న ఎస్సై ఆగడాలు, బాధిత కుటుంబాల ఆవేదన.. వివరాలు రేపటి సంచికలో..

# ఓరుగల్లుపై వరాల జల్లు ఖాయం..

- ముఖ్యమంత్రి పర్యటనలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం
- పూర్తిస్థాయి మంచినీటి కేంద్రంగా భద్రకాళీ చెరువు
- మాఢ వీధుల అభివృద్ధి, నాలాల విస్తీర్ణం, కాజీపేట ఆర్‌వోబీ పనులపై ప్రత్యేక శ్రద్ధ
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు

అక్షరదర్బార్, హన్మకొండ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వరంగల్ నగరంపై వరాల జల్లు కురిపించబోతున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. భద్రకాళీ చెరువును పూర్తిస్థాయిలో మంచినీటి కేంద్రంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కలెక్టర్ నీటి విడుదల ప్రక్రియ పూర్తి చేసిన వెంటనే చెరువు శుద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. భద్రకాళి మాడ విధుల అభివృద్ధి, నాలాల విస్తీర్ణం, కాజీపేట ROB పనులపై ప్రభుత్వం ప్రత్యేకంగా ముందుకు వెళ్తుందని అన్నారు. వరంగల్ మహా నగరానికి మరో మణిహారంగా ఉన్న మామునూర్ విమానాశ్రయ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రానున్న రోజుల్లో రైలుమార్గం, రోడ్డు మార్గంతో పాటు వాయుమార్గం కూడా రావడం వల్ల పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. హనుమకొండ సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్దన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు ప్రవీణ్య, సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి నాయిని మాట్లాడారు.

## మహానగరంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరంగల్ మహా నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తుందని నాయిని అన్నారు. నిన్న హైదరాబాద్ వేదికగా హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర అభివృద్ధిపై ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి, జిల్లా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సుధీర్ఘంగా సమీక్షా నిర్వహించారన్నారు. చాలా అంశాలు సమావేశం అనంతరం కొలిక్కి వచ్చాయని, గత ప్రభుత్వ హయాంలో అటువంటి సమీక్ష నిర్వహించిన దాఖాలాలు లేవని ఎద్దేవా చేశారు. పార్లమెంటరీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణలో ప్రభుత్వం కులగణన సర్వే ప్రారంభించిందన్నారు. ఈ సర్వే తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని, ప్రజలందరూ సర్వేకు సహకరించాలని, వాస్తవాలనే అధికారులకు చెప్పాలని ఆయన కోరారు.



- మున్సిపల్ కార్మికులకు ప్రతినెల వేతనంపై ప్రభుత్వం రూ.వెయ్యి పెంపు
- భూపాలపల్లి మున్సిపాలిటీలో సర్కారు ఉత్తర్వులు బేఖాతర్
- ఇక్కడ మున్సిపల్ కార్మికులకు కొద్ది నెలలు అందని పెరిగిన రూ.వెయ్యి
- ఏరియర్స్ చెల్లింపు కోసం ఒక్కొక్కరి నుంచి కొందరు రూ.వెయ్యి వసూలు
- అయినా ఇప్పటికీ కార్మికులకు ఏరియర్స్ చెల్లించని వైనం

# పేమెంట్ కలెక్షన్!

## భూపాలపల్లి మున్సిపాలిటీలో వసూళ్ల పర్వం

అక్షరదర్బార్, నిఘావిభాగం :
జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణం శరవేగంగా విస్తరిస్తుంది. అభివృద్ధిలో పరుగు పెడుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. సమగ్ర ప్రగతి కోసం వివిధ పద్దుల నుంచి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తుంది. ఈ క్రమంలో పక్కా ప్రణాళికతో డెవల ప్మెంట్ పై దృష్టి సారించాల్సిన స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలోని కొందరు అధికారులు, ఉద్యోగులు తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ప్రతి పనికో రేటు ఫిక్స్ చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమతుల నుంచి మొదలుకొని ఇంటి నెంబర్ల కేటాయింపు, నల్లా కనెక్షన్లు, కాంట్రాక్టర్లకు చెల్లింపులు, పన్నుల వసూళ్ల వరకు అందిన గాడికి దండుకుంటున్నారు. చివరకు ఈ మున్సిపాలిటీకి చెందిన అవుట్ సోర్సింగ్ కార్మికులను కూడా వదిలిపెట్టడం లేదు. ఇక్కడ అవుట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న సానిటేషన్ సహా ఇతర కార్మికులకు వేతనాల చెల్లింపులోనూ ముడుపులు ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఈ కార్మికులకు రావాల్సి ఉన్న ఏరియర్స్ అమౌంట్ చెల్లింపు కోసం ఇటీవల డబ్బు కలెక్షన్ చేసినట్లు సమాచారం. ఒక్కొక్కరి నుంచి రూ.వెయ్యి చొప్పున వసూలు చేసినట్లు తెలిసింది. డబ్బు సమర్పించుకున్నప్పటికీ కార్మికులకు మున్సిపాలిటీ నుంచి రావాల్సిన ఏరియర్స్ అమౌంట్ అందకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

### - రూ.వెయ్యి పెంపు

2023 మే 1న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మేడేను పురస్కరించుకుని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న సానిటరీ సహా వర్కర్స్ కు అందరికీ ప్రతినెల వేతనంపై రూ.1000 పెంచుతున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందుకు అనుగుణంగా జీహెచ్ఎంసీతోపాటు రాష్ట్రంలోని పలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో సానిటరీ సహా వర్కర్స్ అందరికీ ప్రభుత్వం పెంచిన రూ.వెయ్యి వేతనంతో కలిపి చెల్లింపులు జరుగుతున్నాయి. జనరల్ ఫండ్ నుంచి కార్మికులకు వేతనాల చెల్లింపులు నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో మాత్రం ఔట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న సానిటరీ సహా ఇతర విభాగాల కార్మికులకు రూ.1000 పెంపు ఉత్తర్వులు కొద్ది నెలలు అమలు కాలేదు. దీంతో ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం పెరిగిన రూ.వెయ్యి ఏరియర్స్ అమౌంట్ చెల్లించాలని ఇక్కడి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరారు. వాయిదా వేస్తూ వచ్చిన మున్సిపల్ అధికారులు ఇటీవల దసరా పండుగ ముందు కార్మికులకు రావాల్సి ఉన్న రూ.1000 ఏరియర్స్ చెల్లింపులకు సానుకూలత కనబరిచినట్లు తెలిసింది. అయితే ఈ మున్సిపాలిటీ కార్యాలయంలో అన్నీ తానై వ్యవహరిస్తున్న ఓ ఉద్యోగి చెల్లింపుల కోసం కార్మికులకు ఒక షరతు పెట్టినట్లు సమాచారం. ఒక్కొక్కరు.1000 చొప్పున ఇస్తే దసరా పండుగకు ఉపయోగపడేలా ఏరియర్స్ అమౌంట్ మున్సిపాలిటీ నుంచి ఇప్పిస్తానని చెప్పారు. కొద్ది నెలల నుంచి ఎదురుచూస్తున్న కార్మికులు ఎంతో ఆశపడి ముడుపులు ఇచ్చేందుకు ముందుకొచ్చినట్లు తెలిసింది.

### - వింగ్ వారీగా వసూలు

ఈ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న కార్మికులు 160 మందికి పైగా ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ ఆఫీసులో కలెక్షన్ కింగ్ గా ప్రచారంలో ఉన్న ఉద్యోగి సూచన మేరకు మున్సిపాలిటీలోని సానిటరీ సహా ఇతర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వింగ్ వారీగా నేతృత్వం వహిస్తున్న వ్యక్తులు దసరా పండుగ ముందు వసూళ్లు చేశారు. అంతేకాదు కార్యాలయానికి పిలిచి ఏరియర్స్ డబ్బు చెల్లింపునకు కుదిరిన అవగాహనను చెప్పి తెల్లవారి వేతనాలు పడగానే కలెక్షన్ చేశారు. ఈ వసూళ్ల పర్వంలో ప్రధానంగా ఆయా వింగ్ కు చెందిన చెందిన ముగ్గురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కీలకపాత్ర వహించినట్లు తెలిసింది. కార్మికుల నుంచి వసూలైన డబ్బు అక్రమార్కుల చేతికి అందినట్లు సమాచారం. కానీ, కార్మికులకు దసరా పండుగకు కాదు.. కొద్ది రోజుల క్రితం జరుపుకున్న దీపావళి పండుగకు కూడా మున్సిపాలిటీ నుంచి రావాల్సిన ఏరియాస్ డబ్బు అందలేదు. ఇప్పటికీ మున్సిపాలిటీ కార్మికులు ఏరియర్స్ డబ్బు కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ కలెక్షన్ బాగోతం తన దృష్టికి రావడంతో ఈ మున్సిపాలిటీకి చెందిన పొలిటిషియన్స్ లో ముఖ్య నేత ఒకరు తన సంగతేమిటని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఈ వ్యవహారం ఏరియర్స్ అమౌంట్ అందకపోగా ఈనెల తమ వేతనం చెల్లింపుపై ప్రభావం చూపేనా? అని కార్మికులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.



## ఆర్థిక సాయం.

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మల్యాల ఓదెలు మంగళవారం చనిపోవడంతో విషయం తెలుసుకున్న తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ నాయకుడు గంగుల రమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంట గోపాల్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మంతెపూరి తిరుపతి, కోశాధికారి పల్నాటి శ్రీనివాస్, లాంచాని దేవేందర్, సత్తన్న యువసేన అధ్యక్షులు గడ్డం మహేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి రాజు, మల్యాల కొమురయ్య, మంతెపురి శంకర్, ఊకంటి రవీందర్ రెడ్డి, మల్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

### భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కులగణన కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అధికారులతో కలిసి ఇంటికి స్టిక్కర్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు చేపట్టబోయే సమగ్ర సర్వే బీసీలకు 96 కులాలకు చట్టబద్ధత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఎమ్మార్వో కల్వ సత్యనారాయణ, చిందం రవి పాల్గొన్నారు

## దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు

### -సూర్యనాయక్ తండా ఒడిసిఎంఎస్ సెంటర్ ఇంచార్జ్ అజ్మీర రఘు

అక్షర దర్బార్, శాయంపేట ఆరు గాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని సూర్య నాయక్ తండ ఒడిసిఎంఎస్ సెంటర్ ఇన్చార్జ అజ్మీర రఘు అన్నారు. ఈ సందర్భంగా అజ్మీర రఘు రైతులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు సన్నారకం ధాన్యానికి బోనస్ ధర చెల్లి చెల్లిస్తుందని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి బోనస్ ప్రయోజనం పొందాలని అన్నారు. ప్రతి గింజకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ వస్తాయని అన్నారు. సుర్యనాయక్ తండ మరియు గంగినేని గూడెం రైతులు కొనుగోలు సెంటర్ ను వినియోగించుకోవాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు మొదటి రకానికి రూపాయలు 2320,రెండవ రకానికి 2300 ధర చెల్లిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## ప్రజలు సహకరించాలి

### కలెక్టర్ సత్య శారదా

### సర్వే ను పరిశీలించిన కలెక్టర్

అక్షర దర్బార్, నర్సంపేట/చెన్నారావుపేట : సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములై ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం నర్సంపేట మండలం పాత మగ్ధుంపురం, చెన్నారావుపేట మండలం అమినాబాద్, పర్వతగిరి మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమాల్లో జెడ్పి సీఈఓ సర్వే నోడల్ అధికారి రామిరెడ్డి, సిపిఓ



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్య శారద

గోవింద రాజన్, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.